# నక్క మరియు కొంగ

ఒక అడవిలో నక్క మరియు కొంగ స్నేహంగా ఉండేవి.ఒకరోజు నక్క ,కొంగని భోజనంకు పిలిచింది.ఆ కొంగ,నక్క యొక్క ఆతిధ్యాన్ని ఒప్పుకొని,చీకటి పడే లోపల నక్క ఇంటికి చేరుకుంది.

నక్క తన స్నేహితునికి రసంను చేసింది. కానీ సహజంగానే నక్క బుద్ధి వంకర  బుద్ధి కదా! నక్క ఆ రసంను ఒక చదునుగా ఉండే పాత్రలో పోసింది. ఎంతో రుచికరంగా ఉన్న ఆ రసంను త్రాగడానికి కొంగ ప్రయత్నం చేసింది.

కానీ ఎంత ప్రయత్నించినా కొంగ తన పొడవైన ముక్కుతో త్రాగలేకపోయింది.అలానే ఆకలితో ఇంటికి చేరుకుంది.ఇది చూసి తెలివి గల నక్క తనలో తానే నవ్వుకుంది.

కొన్ని రోజుల తరువాత, కొంగ, నక్కని భోజనంకి పిలిచింది. ఆ నక్క అనుకున్న సమయానికి కొంగ ఇంటికి చేరుకుంది. కొంగ, ఆ నక్కకి స్వాగతం పలికి, ఒక పొడవైన, ఇరుకైన మూతి గల జగ్గులో రసంను పోసింది. కొంగ మాత్రం తన పొడవైన ముక్కుతో ఎంతో తేలికగా,ఇష్టంగా ఆ రసంను త్రాగింది.

కానీ నక్కనోరు ఎంత ప్రయత్నం చేసినా ఆ జగ్గులోకి పోలేదు. ఆకలితోనే నక్క ఇంటికి చేరుకుంది. తాను కొంగతో మెదిలిన తీరును గుర్తు చేసుకొని మంచితనంను అలవాటు చేసుకుంది.

**కథలోని నీతి:-** మనం ఎదుటివారితో ఎలా ప్రవర్తిస్తామో, ఇతరులు కూడా మనతో అలానే ప్రవర్తిస్తారు.

www.msbadi.com

LIVEWORKSHEETS